# ముఖాముఖి

ప్రభువు నందు ప్రియులైన "యేసే జవాబు" పాఠకులకు, శ్రేయోభిలాషులకు క్రీస్తు నామమున శుభమని చెప్పి వ్రాయునది

దేవుని మహా కృప వలన, ఆయన ఇచ్చిన వాగ్ధానమును బట్టి సంఘ పరిచర్య, "తొలకరి వాన" T.V. పరిచర్య, పత్రిక పరిచర్యలను అనాథ పిల్లల పరిచర్యలను ఎంతో ప్రోత్సాహకరంగా ఆశీర్వాదకరంగా మీ అందరి ప్రార్థనల ద్వారా మరియు సహకారంతో ముందుకు కొనసాగింపచేయుచున్నాము.



అనేక విధములుగా దేవుడు సహాయం చేసినందుకు నిండు వందనములు తెలియజేయుచున్నాను. సువార్తను ప్రకటించుటయే ధ్యేయంగా పెట్టుకొని, ఈ పరిచర్యలో ముందుకు సాగుతుండగా ప్రభువు అనేక మార్గాలను తెరచుచున్నాడు. భారతదేశపు నాలుగు మూలలకు సువార్తను తీసుకువెళ్ళాలనే భారంతో ప్రార్థిస్తున్నాము. "తొలకరి వాన" అనే T.V. కార్యక్రమాల కొరకు పత్రిక పరిచర్య కొరకు ప్రార్థించండి. ప్రభువు మిమ్మును ప్రేరేపిస్తే మీ కానుకలను పంపుట ద్వారా ఈ పరిచర్యలో పాలిభాగస్థులుకండి.

**- ఎడిటర్ రెవ. జేసుదాస్**

అంకిరెడ్డిపాలెం.





# పుట్టినరోజు శుభాకాంక్షలు



క్రాంతికుమార్-మాధవిల చిరంజీవి

**చి॥ బాలతోటి సార్విక్**

మొదటి జన్మదిన శుభాకాంక్షలు

2014 డిసెంబర్ 19

అంకిరెడ్డిపాలెం

2014 డిసెంబర్ 25

**రెవ॥ మైదుకూరి మోజెస్** గారికి

67వ జన్మదిన శుభాకాంక్షలు



**Wish You A Happy Christmas**

**and Prosperous**

**Bright New Year 2015**

క్రిస్మస్ పాటలు పాడుచూ, క్రొత్త బట్టలు ధరించి దేవుని ఆలయమునకు వెళ్ళి వస్తే ఆ పండుగకు అర్థం లేదు. అంతేగాక నీకు కూడా ఆశీర్వాదము లేదు గనుక మన హృదయాన్ని మాత్రమే గాక మన కానుకలను, దశమ భాగములను మ్రొక్కుబడులను ప్రథమ ఫలములను ప్రభువుకు మనఃస్ఫూర్తిగా సమర్పించాలి. అదియే నిజమైన క్రిస్మస్. సామె 23 : 9, రోమా 12 : 1– 2

ప్రభువు సేవలో

**- ఎడిటర్ రెవ. జేసుదాస్**

అంకిరెడ్డిపాలెం.

**"యేసే జవాబు" పత్రిక కావలసిన వారు మాకు ఫోన్ చేయండి లేదా మీ అడ్రస్‌ను SMS చేయగలరు**

*If undelivered returns to*

Our Address :

**K. JESUDAS PASTOR**

**Praise Prayer Fellowship**

Ankireddy Palem,

GUNTUR-5, A.P, India

Ph: 9052415719, 9391130945

***ఆరాధన సమయములు :***

ఉదయకాలపు ప్రేయర్ సెల్ : ఉ।। 5గం.

ఆదివారం ఉ।। 8 గం।। సండేస్కూలు

ఆదివారం ఉ।। 11 గం।। ఆరాధన

బుధవారం స్త్రీలకూడిక రాత్రి 8 గం.

శనివారం రాత్రి 8 గం విజ్ఞాపన కూడిక

ప్రతినెల 2వ శుక్రవారం

ఉ।। 11 గం ఉపవాస కూడిక

Mail ID : marthakopuri@gmail.com

Youtube : Tolakarivaana T.V. programme by Martha Jesudas

Face Book : mathajesudas



యేసే జవాబు ద్విమాస పత్రిక - నవంబర్-డిసెంబర్

# Anger is not good

Anger in and of itself is not good or bad. It simply depends on the context in which it is used. Anger that is properly directed can be used to propel you toward righteousness. When handled improperly, however, it can cause you to sin. The decision is up to you. When you become angry, deal with your anger and allow it to move you toward decisions that are pleasing to God.

**A. Anger is an emotion.**

1. God has feelings and anger is one of them.
2. You were created on God's image (Genesis 1 : 26^27), so you were created with feelings. a. It is normal for people to have emotions and feelings (James 5 : 17).
3. Anger in and of itself is not bad; it just depends on how it is used.

a. Any anger that leads to sin is inappropriate (James 1 : 19 ; Proverbs 16 : 32 ; Proverbs 19 : 11; Ecclesiastics 7 : 9 ; Proverbs 15 : 18).

4. Let your anger propel you toward doing what's right.

a. You should be angry at the devil's interference in your life and in the lives of others.

b. Sometimes a mild irritation with something that you should be angry about can be sin.

**B. Listed below are four biblical principles about anger.**

1. Control your feelings and never be compelled to act on feelings alone ; instead, act on the Word of God, and your emotions will line up with the Word.
2. Don't be hasty when you are angry (Ecclesistaes 7 : 9 ; Proverbs 15 : 18 ; Psalm 103 : 8; Proverbs 25 : 8 ; Titus 1 : 7)

a. Deal with your anger appropriately (Ephesians 4 : 26; John 9 : 4)

3. When you are angry, you are much more vulnerable to sin (1 Samuel 11 : 6).
4. In some cases anger is appropriate, and it may be sin if you are not angered by a sinful situation that exists in your life or the life of someone else.



**Mr. Philip P. Bennie,** Hyderabad

మరియు ప్రవచనములు నమ్మదగినవి. నెరవేర్చబడదగినవి తెలియజేయటానికి మత్తయి సువార్త రుజువుగా ఉన్నది.

**ఇమ్మానుయేలు విశిష్ఠత :**

యూదా జనాంగమును ఎంచుకొన్న దేవుడు యూదా గోత్రములలోనే ఇమ్మానుయేలుగా జన్మించెను. (ఆది 49 : 8, 9) కన్యక గర్భవతియై కుమారుని కనునని అతనికి ఇమ్మానుయేలు అని పేరు పెట్టబడునని ప్రవచింపబడెను. నక్షత్రము యాకోబులో ఉదయించునని రాజదండము ఇశ్రాయేలులో నుండి లేచునని వ్రాయబడెను. ఈయన బెత్లేహేములో జన్మించునని మీకాకు దేవుడు బయలు పరచెను.
(మీకా 5 : 2) పాపము ద్వారా దేవుని దూరము చేసుకొనగా ఇప్పుడు ఆయన మరలా మనకు తోడుగా ఉండుటకు తిరిగి ఇమ్మానుయేలుగా వచ్చెను. అందుకే ఒక వేళ ఈ ఇమ్మానుయేలును నీ హృదయములో కలిగి లేకున్నట్లయిన ఇప్పుడే ఆయనను నీ హృదయములోనికి చేర్చుకొని ఆయన తోడును సహవాసమును కలిగి జీవించుము. ఆయన సహవాసములో అనగా ఆయన సన్నిధి నీడ కలిగి ఆయనలో జీవించుము.

Sub Editor

**Pastor Mrs. Martha Jesudas,** B.Th, B.D.

| | | |
|---|---|---|
| **P** | - | **Patient** |
| **A** | - | **Affectionate** |
| **R** | - | **Responsible** |
| **E** | - | **Encouraging** |
| **N** | - | **Noble** |
| **T** | - | **Tolerant** |
| **S** | - | **Sacrifice** |

**These qualities should have parents**





5వ రోజు ఆదరణ కూడికకు వచ్చి అభిమానులు, సేవకులు, పాస్టరు మోజెస్ గారి సేవలు, ప్రసంగాలు, సలహాలు ఎంతో కొనియాడదగినవి అని ప్రశంసించారు.

పట్టుదల, ముక్కుసూటిగా మాట్లాడటం, నిస్వార్థం, కపటం తెలియని చిన్న పిల్లల మనస్తత్వం అని ఆయన యొక్క గొప్పతనాన్ని చాటి చెప్పారు. ఎన్ని రిఫరెన్సులయినా బైబిల్ తీయకుండా చెప్పగలిగిన పరిశుద్ధాత్మ శక్తి గలిగిన దైవజనులు అని కొనియాడారు. పిల్లలమైన మాకు మంచి పునాదివేసి, భయభక్తులు నేర్పి, దేవుని పనిలో ముందుకు కొనసాగింప జేయున్న దేవునికే మహిమ చెల్లునుగాక. తమ్ముడు ప్రభు మోజెస్, నేను English, Telugu మెస్సేజ్ ఇవ్వాలనేది ఆయన బలమైన కోరిక. ఆవిధంగా ఇస్తుంటే ఎంతో పరవసిస్తూ ఆనందభాష్పాలు విడుస్తూ కూర్చుండేవారు. ఎల్లప్పుడు నన్ను, నా తమ్ముడిని దేవుని సేవలో బలంగా వాడబడాలని ప్రోత్సహించేవారు. తుది శ్వాస వరకు కూడ కీబోర్డు బాగా నేర్చుకోవాలి, ఇంగ్లీషు మాట్లాడాలని పట్టుదలతో ఉండేవారు.

ప్రేమానురాగాలకు మారుపేరు, నవ్వుల జల్లులు చిరుమంద హాసాలకు నిలయం మా తండ్రిగారి ఇల్లు...సమస్త ఘనత మహిమ దేవునికే చెల్లును గాక !

ఇట్లు ప్రభువు సేవలో...

పాస్టర్ మార్త జేసుదాసు B.Th., B.D



కుమారుడుతో పాస్టర్‌మోజెస్ గారు



కుమార్తెతో పాస్టర్‌మోజెస్ గారు

నా తండ్రి జీవితమంతా ఎంతో చేదుమయంగా మారిన సమయంలో 1980 ఆదివారం ఉదయం 8 గం॥లకు బాబు జన్మిస్తాడని మా తల్లి గారికి దర్శనం కలిగింది. మరలా దేవుడు జ్ఞాపకం చేసుకొని నా తమ్ముడు ప్రభు మోసెస్‌ను 1980 జనవరి 27వ తేదీన దేవుడు అనుగ్రహించాడు. అప్పుడు ఇంకా వారి యొక్క ఆత్మీయ జీవితం మొదలైంది. దేవుని సేవకులకు దశమ భాగాలు ఇస్తూ సిమెంట్ ఫ్యాక్టరీ తాడేపల్లిలో ఫర్టిలైజర్స్‌లో ముఠాపని చేస్తూ సిమెంటు ఫ్యాక్టరీలో 4 సెంట్లు స్థలం 160 రూ॥లకు కొని ఇల్లు వేసుకుని ఉన్నారు. ప్రభువు ఇచ్చిన దర్శనం ప్రకారం ఆత్మీయ తండ్రియైన వరగానిలో సేవచేయుచున్న లూకా గారి ద్వారా బాప్తిస్మం తీసుకొని, ఆయన దగ్గరే బైబిల్ తర్ఫీదు పొంది వరగానిలో సేవ చేసియున్నారు.

తరువాత నాకు 7 సం॥ నా తమ్ముడికి 5 సం॥ల ప్రాయంలో సిమెంట్ ఫ్యాక్టరీ దగ్గర ప్రకాష్ నగర్‌ను ప్రభువు వారు చూపించారు. అందరూ కమ్యూనిష్టు పార్టీవారు. అప్పుడు వారు నాన్నగారిని ఎంతో ఆదరించి ప్రేమించి ఆశ్రయమిచ్చి అక్కడ పరిచర్య 2000 సం॥ల వరకు కొనసాగించారు. అక్కడ ఎంతో మంది బాప్తిస్మములు, ఉపవాస కూడికలు పెట్టి గర్భఫలం లేని వారికి గర్భఫలాలు దయచేసి దేవుడు ఇరువురిని ఉన్నతంగా వాడుకున్నారు.

1987లో నాన్నగారికి మ్యారెజ్ లైసెన్స్ కూడా వచ్చింది. ఎంతోమంది బిడ్డలకు వివాహాలు చేసి ఎన్నో అన్యుల కుటుంబాలను ప్రభువులో నడిపించారు. పలు గ్రామాల్లో కాలి నడకన వెళ్ళి సువార్తను ప్రకటించటం ప్రాతూరు, కుంచెనపల్లి, గుండెమెడ, తాడేపల్లి ఎన్నో ప్రాంతాలలో కృష్ణా జిల్లా, ఖమ్మం జిల్లా, గుంటూరు జిల్లా, విశాఖ పట్టణం ఎన్నో పట్టణాలలో దేవుడు నా తల్లిదండ్రుల ఇరువురిని వాడుకున్నారు.





ఎంతో పట్టుదల కలిగి ఎల్లప్పుడు అనగా ప్రతి రోజు సాయంత్రం కొండమీదకి ఏకాంత ప్రార్థనకు వెళ్ళి మోకరించి గంటలతరబడి ప్రార్థించేవారు. ప్రతి శనివారం కొండమీద అందరిని సమకూర్చి ప్రార్థించేవారు. నా తల్లిగారు ప్రవచనాలు స్వస్థత వరాలు కలిగి ఎన్నో కుటుంబాలు బలపర్చారు. షాలేమ్ ప్రార్థన మందిరంలో చేయబడిన ప్రతి ప్రార్థనకు వెంటనే జవాబు వచ్చేది.

ప్రతి ఆదివారం సాయంత్రం మంగళగిరి శానిటోరియం హాస్పిటల్ రెండు కొండల మధ్య గుండా నడిచి వెళ్ళి కరపత్రాలు పంచి, రోగులకు సువార్త అందిస్తూ వారిని ఆదరించి బలపరచేవారు. విజయవాడ గవర్నమెంట్ హాస్పటల్‌ను దర్శించేవారు. మంగళగిరి గవర్నమెంట్ హాస్పిటల్‌ను దర్శించేవారు. నిజముగా ఎన్నో నిందలు, అవమానాలు చదువు, సంధ్యలేని మోటివాడు, నత్తివాడు, బ్రతుకుదెరువు పాస్టరువని మొఖాన అవమానపరచేవారు, రోషపడని వ్యక్తి నా తండ్రి. నాకు కోపం వచ్చి ఏమైనా అంటే దేవుడు చూసుకుంటాడు, వాళ్ళని ఏమి అనవద్దు అనేవారు.

నిస్వార్థము, కపటము లేని వాడుగా ముక్కుసూటి మనిషి, అందరిలో కలిసిపోయే తత్వం గలిగిన వ్యక్తి నాతండ్రిగారు. ఏదైనా మాట్లాడాలంటే అంటే మొఖానే గద్దించేవారు. దశమభాగం తీయుటలో ఏమాత్రం వెనుకాడేవారు కాదు. మీటింగ్స్ పెట్టేవారు, వచ్చే సేవకులకు, పోయే సేవకులను నా తల్లిగారు ఎంతో ప్రియముగా ఆతిధ్యమిచ్చేవారు.

ఎల్లప్పుడు యేసన్న స్వరమన్నా నీవెప్పుడైనా విన్నావా, పరవాసినినే జగమున ప్రభువా, నా ప్రియ యేసురాజా ఆదుకో నన్నెప్పుడు, అమూల్య రక్తము ద్వారా రక్షణ పొందిన జనులారా, విడువను నిను ఎడబాయనిన అనే పాటలను ఇష్టంగా పాడుకునేవారు. బేతేలు మినిస్ట్రీస్, విజయవాడ